శుక్రవారం 24 జనవరి 2025 డిజిటల్ ఎడిషన్ ఉమ్మడి వరంగల్

విశాల భారతి
# జనవాణి

వరంగల్ | హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి | ములుగు
జనగాం | మహబూబాబాద్



# ఉద్యమం.. సేవ @ జయపాల్

- పార్టీయే ప్రాణం
- చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు
- తండ్రి వెంకట్‌రెడ్డి స్ఫూర్తితో రాజకీయాల్లోకి..
- తెలంగాణ ఉద్యమంలో బేతి జయపాల్‌రెడ్డి కీలక పాత్ర
- 1989 నుంచి 2024 వరకు పార్టీ అభ్యర్థుల గెలుపునకు విస్తృత ప్రచారం



## 23 ఏళ్ల వయస్సులోనే విజయం..

జయపాల్ రెడ్డి తొలుత 1989లో స్నేహితులు మరియు ఇతని తండ్రి గారి స్నేహితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకుల సూచనలతో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అనంతరం 23 ఏళ్ల వయస్సులో అంటే 1992లో ఓ స్వాతంత్ర సమరయోధుడుపై తాటికొండ పీఏసీఎస్ డైరెక్టర్‌గా విజయం సాధించారు. 1995లో టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా 26 ఏళ్లకే తాటికొండ పీఏసీఎస్ చైర్మన్ గా ఎన్నికై అన్నదాతల సంక్షేమానికి కృషి చేశారు. 2006లో కొత్తపల్లి ఎంపీటీసీగా గెలుపొంది గ్రామస్తుల సంక్షే మానికి కృషి చేశారు.

## బాల్యం, విద్యాభ్యాసం

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన బేతి వెంకట్‌రెడ్డి-అమృతమ్మ దంపతులకు బేతి జయపాల్ రెడ్డి జన్మించారు. అతడికి సోదరుడు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. అందరిలో చిన్నవాడైన జయపాల్ రెడ్డి 1997లో వీనారెడ్డిని వివాహం చేసుకున్నాడు. అతడికి కుమారుడు భరత్ సింహారెడ్డి, కూతురు త్రివేణి రెడ్డి ఉన్నారు. తాటికొండ హైస్కూల్‌లో టెన్త్ వరకు చదువుకున్న జయపాల్‌రెడ్డి హన్మకొండలో ఇంటర్‌మీడియట్, డిగ్రీ బీఏ కోర్సు పూర్తి చేశారు. జయపాల్‌రెడ్డి చిన్నప్పటి నుంచే చురుకుగ్గా ఉండేవాడు. ప్రాథమిక విద్యాభ్యాసం నుంచే చదువుతోపాటు తోటి విద్యార్థులతో కలిసి మెలిసి ఉంటూ ఉన్నత నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకున్నారు.



ఏడాదికో పార్టీ మారే ఈ రోజుల్లో ఆయన 34 ఏళ్లుగా ఒకే పార్టీలో ఉన్నారు. చిన్నప్పటి నుంచే మంచి రాజకీయాలను ఒంట బట్టించుకున్న ఆయన పార్టీలో చేరినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం, కార్యకర్తలు, ప్రజల కోసం పనిచేస్తూ వస్తున్నారు. రాజకీయాలంటే సేవ అని, పార్టీ అంటే ప్రాణంగా భావించే ఆయన పార్టీ కోసం ఉన్న ఆస్తులు పోగొట్టు కున్నాడు. ఫుల్ టైమ్ నాయకుడిగా పనిచేసే బేతి జయపాల్ రెడ్డి 2003 లో చేపట్టిన పాదయాత్రలో చురుకుగ్గా పాల్గొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ నుంచి ప్రశంసలు అందుకున్నాడు. ఉద్యమ సమయంలో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొని కేసుల పాలయ్యాడు. 1989 నుంచి 2024 వరకు జరిగిన అనేక ఎన్నికల్లో తన బృందంతో కలిసి పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం చేసి వారి విజయంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని అధిష్టానం నుంచి మన్ననలు అందుకున్నాడు.





## తెలంగాణ ఉద్యమంలో..

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరుగుతున్న సమయంలో జయపాల్ రెడ్డి ఉద్యమంలో భాగస్వాముడయ్యారు. అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమంలో ఎక్కడ ఎలాంటి కార్యక్రమం అయినా చురుకుగ్గా పాల్గొని అప్పటి పెద్దల సూచనలు పాటిస్తూ క్రియా శీలకంగా పాల్గొన్నాడు. కాంగ్రెస్ పార్టీ తరుపున కాజీపేటలో రైలురోకోలో అప్పటి ఎంపీ సిరిసిల్ల రాజయ్య, అప్పటి ఎమ్మెల్యే రాజయ్యల ఆధ్వర్యం లో పాల్గొనగా, వారితో పాటు జయపాల్ రెడ్డిపై కూడా రైల్వే కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంతో తెలంగాణ ఏర్పాటు తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆయనపై ఉన్న కేసులు కొట్టి వేయబడ్డాయి.




## రాజీవ్‌గాంధీ, రాజశేఖర్‌రెడ్డి ఆదర్శం

జయపాల్ రెడ్డిది కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబం. తండ్రి వెంకట్ రెడ్డి చాలా ఏళ్లుగా హస్తం పార్టీ నాయకుడిగా పనిచేశారు. స్వాత్రంత్యం తరువాత గ్రామపంచాయతీ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తర్వాత అప్పటి ప్రభుత్వం పంచకమిటీని నియమించింది. ఈ క్రమంలో వెంకట్ రెడ్డి పంచకమిటీ మెంబర్, సెక్రటరీగా ఎన్నికయ్యాడు. వ్యక్తిగతంగానే కాకుండా, పార్టీ పరంగా తన తండ్రికి మంచి పేరు ఉండడంతో అదే పద్ధతిన జయపాల్ రెడ్డి జనంతో కలిసి పోయేవాడు. తండ్రి సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకున్న ఆయన దివంగత రాజీవ్ గాంధీ, రాజశేఖర్ రెడ్డిని స్ఫూర్తి తీసుకొని కాంగ్రెస్‌లో చేరి 34 ఏళ్లుగా పార్టీ కోసం, ప్రజాసేవ చేస్తూ ముందుకు సాగుతున్నాడు.



# 30ఏళ్ల ప్రస్థానం

## సబ్బండ వర్గాలు మెచ్చిన జయపాల్‌రెడ్డి




### 34 ఏళ్లుగా అనేక పదవులు..

బేతి జయపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సుమారు 34 ఏళ్లపాటు క్రియాశీల నాయకుడిగా పనిచేస్తున్నారు.

- 1989-1994 వరకు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా పని చేశారు.
- 1994-1998 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు.
- 1998-2003 వరకు స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పని చేశాడు.
- 2003-2013 వరకు పదేళ్ల పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ సెక్రటరీగా పనిచేశాడు.
- 2013-2019 వరకు స్టేషన్ ఘన్ పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన జయపాల్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడిగా కొనసాగుతున్నాడు.
- మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ అభివృద్ధి కోసం, ఆ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం చాలా కష్టపడి పని చేశాడు.
- 1989, 1994, 1999, 2004, 2008, 2009, 2014, 2018, 2024 ఎన్నికల్లో తన బృందంతో కలిసి ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు విస్తృత ప్రచారం చేసి వారి విజయంలో భాగస్వాములు అయ్యారు.

### ఫుల్ టైమ్ కార్యకర్తగా ..

జయపాల్ రెడ్డి రాజకీయంగా మరియు ఆర్థికంగా చాలా నష్టపోయారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఫుల్ టైమ్ గా పనిచేసాడు. 2003లో వైఎస్ఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రల్లో పాల్గొన్న ఆయన 1995 నుంచి నేటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్నారు. కాగా ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి నియోజకవర్గ ఇంచార్జీలతో కలిసి ప్రచారం లో పాల్గొన్నాడు. పార్టీ, అభివృద్ధి కోసం వ్యవసాయ భూము లను చాలావరకు అమ్ముకున్నాడు.





### జయపాల్ రెడ్డి సేవలు పదిలం..

కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే ఆరోగ్యం ద్వారా జిట్టగూడెం తండా, తాటికొండలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించారు. 1992లో ఎంపీ కమాలుద్దీన్ అహ్మద్ సీడీఎఫ్ నిధుల నుండి రూ.2లక్షలతో జిట్టగూడెం నుంచి గాలిగుట్ట వరకు ఫార్మేషన్ రోడ్డు వేయించారు. పీఏసీఎస్ చైర్మన్ గా పనిచేస్తున్న సమయంలో అప్పటి డీసీసీబీ చైర్మన్ దొంతి మాదవ రెడ్డి గారి సహకారంతో దాదాపు రూ.2 కోట్ల వరకు సొసైటీ పరిధిలో రైతులందరికీ షార్ట్ టర్మ్, మిడ్ టర్మ్, లాంగ్ టర్మ్ రుణాలు, ట్రాక్టర్లు ఇప్పించారు. ఆ రుణాలు వైఎస్సార్ హయాంలో మాఫీ అయ్యాయి. ఆ తర్వాత 2004లో ప్రభుత్వం ఏర్పడ్డాక తాటికొండ లో కొన్ని వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించారు. వందలాది మందికి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించారు. రాజశేఖర్ రెడ్డి హయాంలోనే తాటికొండ వాగు, కొత్తపల్లి వాగు, ఘన్ పూర్ రైల్వే బ్రిడ్జిలు నిర్మించాలని అప్పటి నియోజకవర్గ ఇంచార్జీ డా. రాజయ్యతో కలిసి జయపాల్ రెడ్డి వైస్సార్ ను కోరారు.వైస్సార్ వెంటనే స్పందించి మంజూ రు చేయించారు. 2009లో అప్పటి ఎంపీ సిరిసిల్ల రాజయ్య సీడీఎఫ్ నిధుల నుంచి తాటికొండ గ్రామ తాగునీరు సంబంధించిన గ్రామ పంచాయతీ బోర్లకు బావులకు 24 గంటల విద్యుత్ కోసం రూ. 2 లక్షల వ్యయంతో ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయించారు. తాటికొండ లో విజయడైరీ కోసం అప్పటి ఎంపీ నిధులు రూ.లక్ష వ్యయంతో గదిని నిర్మించారు.



### మూడు దశాబ్దాలుగా..





జయపాల్ రెడ్డి మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీకోసం సేవ చేస్తున్నాడు. రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపు ఉన్నా ఆయనకు ఇప్పటి వరకు పార్టీ మరియు కాంగ్రెస్ ప్రభుత్వాల్లో ఎలాంటి సముచిత స్థానం దక్కలేదని స్థానిక నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. పీఏసీఎస్ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్, ఎంపీటీసీగా గెలుపునకు సహ కరించిన కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ నాయకుల సహకారం బేతికి ఉందంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం 34 సంవ త్సరాలుగా కష్టపడి పనిచేస్తున్నా ఎలాంటి సముచిత స్థానం దక్కలేదని, గత 2004నుంచి 2014కాంగ్రెస్ ప్రభుత్వంలో పదేళ్లలో న్యాయం జరగలేదు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్యల సహకారం అందుతుందని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటు న్నారు. జయపాల్ రెడ్డి లాంటి నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తే పార్టీతో పాటు ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేసినట్లు అవుతుందని వారు భావిస్తున్నారు.



### మరువని జ్ఞాపకాలు

1957లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఏర్పాడ్డక మొదటి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా తన పెద్దనాన్న బేతి కేశవ్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి. సౌమ్యుడు మంచి పేరున్న ఇతనికి పాత స్టేషన్ ఘన్ పూర్ నియోజక వర్గంలోని 5 మండలాలలో ప్రతి గ్రామంలో మిత్రులు, అభిమానులు ఉన్నారు. ప్రతి గ్రామానికి ఆయన పేరు తెలువని వారు లేరు. పార్టీకి విధేయుడిగా ప్రత్యేక గుర్తింపు ఉంది. రాజీవ్ గాంధీ చనిపోయిన తర్వాత సోనియాగాంధీని 23 జూలై 1991లో హయగ్రీవ చారీతో కలిసి ఢిల్లీకి వెళ్లి పరామర్శించారు. అదే విధంగా ఢిల్లిలో ఆ తర్వాత జూలై 24వ తేదిన ప్రధాన మంత్రి పీవీ నర్సింహరావు, వైఎస్ఆర్ ను కలిశారు.















